నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
ఆదివారం | అక్టోబర్ 15, 2023 | www.navatelangana.com

సొంత గూటికి చేరిన బోడగుట్ట నాయకులు

నవతెలంగాణ- రాజాపూర్



నిన్న కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన రాజాపూర్ మండలంలోని బోడగుట్టతండాకి చెందిన కొందరు, కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలకు, ప్రలోభాలకు, ఒత్తిళ్ల కారణంగానే కాంగ్రెస్ పార్టీలో చేరమని తెలిపారు. వారు తిరిగి సర్పంచ్ సేవ్య నాయక్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ యువనేత శ్రీ చించోడ్ అభిమన్యు రెడ్డి సమక్షంలో వారికి గులాబీ కండువా కప్పి సాధారణంగా పార్టీ లోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ మరో మారు గెలిపించి కాంగ్రెస్ కు బుద్ధి చెబుతారన్నారు. ప్రజలకు బీఆర్ఎస్ తప్ప మరో పార్టీ భవిష్యత్తు ఇవ్వదన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేసి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గారిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించి, మా గ్రామాన్ని మరింత అభివృద్ధి చెసుకుంటాం అని తెలిపారు.

కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ రాజాపూర్

ఈనెల 18 వ సీఎం చంద్రశేఖర్ రావు మన జడ్చర్లకు అభివృద్ధి ప్రధాత డా"చర్లకోలా లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జడ్చర్ల నియోజకవర్గంలో జరిగే కేసీఆర్ గారి మహాసభకు విచ్చేస్తున్నారు. కావున చోక్కంపెట్ గ్రామపంచాయతీ నుంచి బీఆర్ఎస్ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలనీ రాజాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ యువత అధ్యక్షులు బంగారి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యూత్ వింగ్ అధ్యక్షులు మీసాల రాజు, ఉపాధ్యక్షులు మంచాల ప్రేమ్ కూమార్, మంచాల రాజు, సురేష్, మల్లేష్, శేఖర్, మైను, కృష్ణ, శ్రీకాంత్, వీర స్వామి, బాల్ రాజు, సాయిరాం, నత్తి యాదయ్య రామకృష్ణ, అర్జున్, మల్లేష్, చెన్నయ్య, మాసాయ్య బాలస్వామి, వెంకటేష్, మణికంఠ, పవన్, రామస్వామి, సుదర్శన్, మహేష్, నరేందర్, మహేష్, పార్టీ యూత్ వింగ్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

నిరుద్యోగులతో 'చెలగాటం'

- ఉద్యోగాలు రాక ప్రాణాలు వదులుతున్న యువత
- శనివారం జాతీయ రహదారుల దిగ్బంధం
- నోటిఫికేషన్లు అస్తవ్యస్తం
- లక్షల ఖర్చుతో శిక్షణ
- ఉద్యోగాలు రాక రోడ్లపై తిరుగుతున్న యువత
- ఉద్యోగ క్యాలెండర్‌ను ప్రకటించాలి : మహబూబ్‌నగర్ సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రాములు





నీళ్లు నిధులు నియామకాల పేరుతో సాధించుకున్న తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులు, విద్యార్థులతో చెలగాటమాడుతుంది. లోప భూయిష్టమైన నోటిఫికేషన్లు పోటీపరీక్షలతో విద్యార్థుల జీవితాలు ఆగమవుతున్నాయి. కొంతమంది విద్యార్థులు ఏళ్ల తరబడి శిక్షణ తీసుకొని పరీక్షా విధానం సరిగ్గా లేకపోవడం వల్ల ఉద్యోగాలు రాక తమ ప్రాణాలు తీసు కుంటున్నారు. నిరంతరం వైఫల్యాలలతో నిర్వాణ చేస్తున్న టీఎస్పీఎస్సీ వెంటనే రద్దుచేసి కొత్త కమిటీని ఏర్పాటు చేయాలంటూ కాంగ్రెస్,సీపీఐ(ఎం) ,టీజేఎస్ వంటి పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. నష్టపోయిన విద్యార్థికి మూడు లక్షలు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాయి.



నవతెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసే నోటిఫికేషన్ల విషయంలో తప్పులు ఉండేలా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఏడాది క్రితం గ్రూప్ వన్ లో జరిగిన పేపర్ లీకేజీ విషయంలో వేలాదిమంది విద్యార్థులు యువత భవిష్యత్తు నాశనమైంది. ప్రభుత్వ నిర్వహణ వల్ల కష్టపడి చదివిన వారికి సైతం పేపర్ రద్దు కావడంతో విద్యార్థులు మానసికంగా వేదనకు గురయ్యారు. ఆ తర్వాత కానిస్టేబుల్ భర్తీ విషయంలోనూ అదే జరిగింది. జీవో నెంబర్ 46 తో పాటు ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ల వల్ల అగ్రకుల పేదలకు 95 మార్కులకే కానిస్టేబుల్ ఉద్యోగాలు వచ్చాయి. 124 మార్కులు సంపాదించిన బీసీలకు నిరాశ మిగిలింది. దీంతో మానసిక వేదనకు గురైన యువత ఇద్దరూ ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇంకా అనేకమంది మనోవేదనకు గురయ్యారు. ఇటీవల హైదరాబాదులో ప్రవళిక అనే అమ్మాయి గ్రూప్ 2 వాయిదా పడడంతో ఆత్మకు పాల్పడింది. ఇటువంటి ఘటనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం ఉమ్మడి జిల్లాలో 15వేల మందికి పైగా దరఖాస్తు చేస్తున్నారు. కటాఫ్ పెట్టడంతో అర్హులు అనేక మంది ఉద్యోగాలు రాకుండా పోయాయి. ముఖ్యంగా గురుకుల పోస్టుల్లో కొంతమందిని భర్తీ చేసిన స్థానాల్లో మిగతా వారికి అవకాశం కల్పిస్తే కొంతమందైన లబ్ది పొందుతారు. కానీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వివరించడం వల్ల విద్యార్థులు యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

టీఎస్పీఎస్ ను రద్దు చేయాలని ఆందోళన

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జాతీయ రహదారులు ప్రధాన చౌరస్తాల దగ్గర కాంగ్రెస్ సీపీఐ(ఎం), తెలంగాణ జనసేన వంటి పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.టీఎస్పీఎస్ ని వెంటనే రద్దుచేసి కొత్త కమిటీని ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. స్వచ్ఛందంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం చౌరస్తాల దగ్గర నిరసన తెలియజేసిన రాజకీయ పార్టీలను పోలీసులు అరెస్టు చేయడం దారుణం. ఇప్పటికైనా స్పందించి టిఎస్పిఎస్ ని రద్దు చేయాలి. నోటిఫికేషన్ల ప్రకటనలో పారదర్శకత ఉండాలి. లేనట్లయితే నిరుద్యోగ యువత ఆగ్రహానికి గురికాక తప్పదు.

టిఎస్పిఎస్ ని వెంటనే రద్దు చేయాలి

టీఎస్పీఎస్సీ నిర్వాకం వల్ల వేలాది మంది విద్యార్థులు యువత తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డీఎస్సీలో కేసీఆర్ ప్రకటించినట్లు 13,500 పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయన్న యువత నేడు నిరాశలో ఉంది. ఇప్పటికైనా రాష్ట్ర

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగుల జీవితాలు ఆగం

- కాంగ్రెస్ పార్టీ నేత మాజీ ఎమ్మెల్యే యెన్నం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగుల జీవితాలు ఆగమై పోతున్నాయని మాజీ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీవితంలో ఎంతో భవిష్యత్తు ఉన్న ప్రవళిక మంజించడం బాధాకరమని ఇది ఆత్మహత్య కాదని ప్రభుత్వ హత్య అనే ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సాధిస్తే మన నియామకాలు మనమే చేసుకుందామని ఊహించామని తెలంగాణ తెలంగాణ రాష్ట్రం తెచ్చుకున్నది ఇందుకేనా అని ఆయన అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యమకారుల పాడి మోసామని, నేడు రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఎంతో సంతోషంగా ఉన్నామనుకుంటే ఇప్పుడు కూడా పాడి మోయాల్సిన సమయం ఏర్పడిందని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల్లో దుర్మార్గమైన ప్రభుత్వం అంతమవుతుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార ఏర్పాటు తర్వాత గ్రూప్ వన్ గ్రూప్ లాంటి అన్ని రకాల పరీక్షలు నిర్వహించి నిరుద్యోగులకు బాసటగా నిలుస్తామని ఆయన తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వానికి నిరుద్యోగులు పడుతున్న బాధలు కనిపించడం లేదా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు . విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి కోచింగ్ సెంటర్ల కట్టి చదివిస్తే తీరా పరీక్షలు రాస్తే పరీక్షలు రద్దు కావడం, వాయిదా పడడం లాంటి దుర్ఘటనలతో ఎంతోమంది విద్యార్థులు అసహనానికి లోనై తమ జీవితాలను ముగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యువత విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని దుర్మార్గుల చేతుల్లో తెలంగాణ రాష్ట్రం ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సిరాజ్ కాద్రి, మీడియా సెల్ జిల్లా ఇన్చార్జి సీజే బెనహర్ పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాము యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయి బాబా, సుభాష్ కత్రే తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

- విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే : గ్రామస్తులు

నవతెలంగాణ మహమ్మదాబాద్



విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని గాదిర్యాల్ గ్రామంలో చోటు చేసు కుంది. గ్రామస్తులు, కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం గాదిర్యాల్ గ్రామానికి చెందిన గండిటి అంజిలయ్య(45) వృత్తి రీత్యా వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించేవాడు. శనివారం ఉదయం పొలంలో వరి చేను కోయడానికి విద్యుత్ వైర్లు అడ్డంగా ఉన్నాయని వాటిని తొలగించేందుకు ట్రాన్స్‌ఫార్మర్ బందు చేయడానికి వెళ్లి విద్యుత్ షాక్ కు గురై అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. స్థానిక రైతులు గమనించి అక్కడికి వెళ్లి చూసేసారికి అంజిలయ్య నిర్జీవంగా ఉండడంతో కుటుంబీకులకు సమాచారం అందించారు. గ్రామస్తులు కుటుంబీకుల సభ్యులు సంఘటన స్థలానికి చేరుకొని మహమ్మదాబాద్ పోలీసులకు సమాచారం అందించారు. పొలాల దగ్గర ట్రాన్స్‌ఫార్మర్లను బిగించడంలో గాని అక్కడ వేలాడుతున్న వైర్లను తొలగించడం గాని ట్రాన్స్‌ఫార్మర్ల దగ్గర తీసుకోవాల్సిన జాగ్రత్తలు విద్యుత్ అధికారులు తీసుకోక పోవడంతో... ఒక నిండు ప్రాణం కరెంటు షాక్ కు బలైందని గ్రామస్తులు ఆరోపి స్తున్నారు... భార్య సత్యమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

విదేశీ బైక్ రైడర్లను ఆకట్టుకున్న మహబూబ్ నగర్

- 9 రోజుల పాటు రాష్ట్రంలో బైక్ రైడింగ్ చేయనున్న విదేశీ బైక్ రైడర్లు
- విదేశీ మహిళా బైక్ రైడర్లతో కలిసి బైక్ రైడింగ్ చేసిన మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ఒకప్పుడు తాగునీటికి అవస్థలు పడిన మహబూబ్ నగర్... నేడు విదేశీ పర్యాటకులను సైతం విశేషంగా ఆకర్షిస్తున్నదని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ సహకారంతో మహ బూబ్ నగర్ ను అద్భుతంగా తీర్చిదిద్దడం వల్లే ఇది సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. సమానత్వానికి సాక్షిగా ఫ్రెంచ్ మోటార్ సైక్లిస్ట్ అలిసన్ గ్రున్ ఆధ్వర్యంలోని ఫ్రీ డబ్ల్యూ అనే వేదిక ద్వారా తెలంగాణలో... ఫ్రాన్స్, అమెరికా, యూరోప్, ఆస్ట్రేలియా, సింగపూర, థాయ్‌లాండ్ కు చెందిన 8 మంది విదేశీ బైక్ రైడర్ల యాత్రను శనివారం మంత్రి మహబూబ్ నగర్ లోని తమ క్యాంప్ కార్యాలయం నుంచి ప్రారంభించారు. అనంతరం వారితో పాటు కొద్దిసేపు బైక్ రైడింగ్ చేశారు. బైపాస్ రోడ్డు హ్యాండ్ ఫౌంటెన్ కూడలి వద్ద విదేశీ బైక్ రైడర్ లతో కలిసి ఫోటోలు దిగారు. అనంతరం మీడియాతో మాట్లాడారు... మహిళలకు ఆర్థిక అవకాశాలను అందిస్తూ అసాధారణమైన మోటార్ సైక్లింగ్ అనుభవాలను కల్పించేందుకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకునేందుకు ఫ్రీ డబ్ల్యూ చేస్తున్న ప్రయత్నం చాలా గొప్పదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు, పురుషులు అనే వివక్ష లేని సమాజం రావాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రస్తుతం తెలంగాణ, మహబూబ్ నగర్ విదేశీయులకు స్వర్గధామంగా మారిందన్నారు. మహబూబ్ నగర్ లో జంగిల్ సఫారీ, కేసిఆర్ అర్బన్ ఎకో పార్క్, మన్యంకొండ, శిల్పారామం, నెక్లెస్ రోడ్, ట్యాంక్ బండ్, సస్పెన్షన్ బ్రిడ్జి సహ అనేక పర్యాటక ప్రాంతాలు తమను ఎంతగానో ఆకర్షించాయని విదేశీ మహిళా బైక్ రైడర్లు పేర్కొంటున్నారని మంత్రి తెలిపారు. ఈ ప్రాంతాన్ని సందర్శించేందుకు విమానాశ్రయం నుంచి నేరుగా మహబూబ్‌నగర్‌కు వచ్చారని తెలిపారు.ఫ్రాన్స్, అమెరికా, యూరోప్, ఆస్ట్రేలియా, సింగపూర్ మరియు థాయ్‌లాండ్ కు చెందిన అలిసన్ గ్రున్, సడ్రైన్, ఆష్లీ, జనెల్లి, జువేనా, స్టాసి, లారీ, సిగ్రిడ్, రచన ఈ పర్యటనలో బైక్ రైడింగ్ ద్వారా మహబూబ్‌నగర్, వికారాబాద్, నిర్మల్, వరంగల్ మరియు పోచంపల్లి మీదుగా హైదరాబాద్ చేరుకుంటారని మంత్రి తెలిపారు. వచ్చే ఏడాది నాటికి కరివెన, ఉదండాపూర్ రిజర్వాయర్ల వద్ద పర్యాటక అభివృద్ధితో పాటు మన్యంకొండ రోప్ వే ప్రారంభం అనంతరం మరోసారి ఇక్కడికి వస్తామని విదేశీ బైక్ రైడర్లు మంత్రికి తెలియజేశారు.మహిళలకు ఆర్థిక అవకాశాలను అందిస్తూ అసాధారణమైన మోటార్ సైక్లింగ్ అనుభవాలను కల్పించేందుకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకునేందుకు ఫ్రెంచ్ మోటార్ సైక్లిస్ట్ అలిసన్ గ్రున్ ఆధ్వర్యంలోని ఫ్రీ డబ్ల్యూ అనే వేదిక ద్వారా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళా మోటార్ సైక్లిస్టులు వివిధ దేశాలను పర్యటిస్తూ అక్కడి సంస్కృతి, సంప్రదాయాలను దగ్గర నుంచి చూసేందుకు బైక్ రైడింగ్ చేయడం గొప్ప విషయమని మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శిస్తూ ప్రస్తుతం కొనసాగుతున్న బతుకమ్మ ఉత్సవాల్లో సైతం వీరు పాల్గొననున్నట్లు వెల్లడించారు. బైక్స్ పై తెలంగాణ మహిళలను కలవడంలో భాగంగా 8 మంది మహిళా బైక్ రైడర్లు నేటి నుంచి 9 రోజుల పాటు బతుకమ్మ సంబరాలు, పర్యాటక ప్రదేశాలను సందర్శించడం, కళాకారులు మరియు చేనేత కార్మికులను కలుస్తారని మంత్రి తెలిపారు. ఈ పర్యటనకు హైదరాబాద్ కు చెందిన మోవో సంస్థ ఫౌండర్ జై భారతి మార్గనిర్దేశం చేస్తున్నారు.



సీపీఐ(ఎం), సీఐటీయూ,కాంగ్రెస్, ఆధ్వర్యంలో

జాతీయ రహదారి దిగ్బంధం





జడ్చర్ల : రాష్ట్రంలో ఇటీవలే తెలంగాణ ప్రభుత్వం గ్రూప్-1 రద్దు చెసినందుకు శనివారం జడ్చర్ల కేంద్రంలో నేషనల్ హైవే రహదారి -44 మహబూబ్ నగర్ నుంచి హైదరబాద్ వెళ్లే రహదారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆధ్వర్యంలో హైవే (నిర్బంధం) చేసి రాస్తారోకో నిర్వహి ంచారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో గత తొమ్మిది న్నర సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో నిరుద్యోగులకు ఉద్యోగ నియామకాల్లో తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించారు. ఇచ్చిన నోటిఫికేషన్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ పేపర్ లీకేజీలు జరిగి నిరుద్యోగులను ప్రభుత్వం ఆత్మహత్యల వైపు దారి తీసేలా చేసిందన్నారు. వచ్చే నెలలో జరగబోయే 2023 నవంబర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో తప్పకుండా అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.అనంతరం అక్కడికి పోలిసులు చేరుకొని రాస్తారోకో లో పాల్గొన్న నాయకులను పోలీస్ స్టేషన్ తీసుకెళ్లారు. అదేవిధంగా అఖిలపక్ష ఆధ్వర్యంలో నేషనల్ హైవే 44 జడ్చర్ల కావేరంపేట దగ్గర దిగ్బంధం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ టిస్ పిఎస్ బోర్డును రద్దు చేయాలన్నారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి 13500 టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని చెప్పి మాట మార్చి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నరని మండి పడ్డారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలు పైకి ఎదగాలని వారిని హాస్టల్లో పెట్టి రూముల్లో పెట్టి అప్పులు చేసి చదివిస్తుంటే సీఎం మాటిమాటికి వాయిదా వేస్తుంటే పిల్లలు ఏం కావాలని ప్రశ్నించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దించే వరకూ పోరాటం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు కిల్లె గోపాల్ ,తెలుగు సత్తయ్య కురుమూర్తి ,దీప్లానాయక్, జగన్, నాగరాజు, కృష్ణయ్య, గాలన్న ,ప్రశాంత్, భరత్, తదితరులు పాల్గొన్నారు.



- శీతాకాల సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలి
- మాదిగ విశ్వరూప మహాపాదయాత్రలో మందకృష్ణ మాదిగ

మోడీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి



నవ తెలంగాణ -
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మూడు దశాబ్దాలుగా మాదిగల అభివృద్ధి కోసం ఏర్పాటు చేయ తలపెట్టిన ఏబిసిడి వర్గీకరణ బిల్లు ఇప్పుడు రాకపోతే మరి ఎప్పుడు ఆమోదిస్తారు. గతంలో రాజకీయ పార్టీలన్నీ కాగితం రూపంలో తమ అభిప్రాయాలను తెలియజేశాయి. మాదిగల ఆత్మ గౌరవాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం వెంటనే వచ్చే శీతాకాల సమావేశాలలోనే ఏబిసిడి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. మాదిగ విశ్వరూప మహాయాత్ర అలంపూర్ మొదలు కొని వనపర్తి మీదగా రెండో రోజు నాగర్‌కర్నూలులో సాగింది. ఈ సందర్భంగా అనేక విషయాలు మాట్లాడారు. మాదిగ రిజర్వేషన్ల కోసం అనేక సామాజిక సంఘాలు నాయకులు మద్దతు ఇస్తున్నారని అందులో భాగంగా ఉద్యోగ విరమణ పొందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ జాతీయ అధ్యక్షులు ధర్మరాజు వంటి నాయకుల మద్దతు సైతం కూడగడతామన్నారు. కేంద్రంలో రెండోసారి అధికారం చేపట్టి తర్వాత 100 రోజులలో ఏబిసిడి వర్గీకరణ చేస్తామన్న మోడీ మాటలు నీటి మూటలుగా మిగిలాయని ఆయన అన్నారు. విశ్వరూప మహాపాద యాత్ర ద్వారా కేంద్రానికి కనువిప్పు కలిగేలా మాదిగలు సమాయతం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అక్టోబర్ 7లో అలంపూర్లో మొదలైన ఈ పాదయాత్ర హైదరాబాద్ చేరుకునే సమయానికి రాజకీయ పార్టీల అభిప్రాయంతో పాటు కేంద్రం బిల్లుపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మొదటిసారి చిత్తూరు జిల్లా తిరుపతిలో ఏబిసిడి వర్గీకరణ పై బీజేపీ తీర్మానం చేసిన విషయమై గుర్తు చేశారు. అనేకసార్లు కేంద్ర హోం శాఖ మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో వర్గీకరణ బిల్లు అమలు చేస్తామనే విషయం చెప్పారని గుర్తు చేశారు. మహిళా బిల్లు కంటే మాదిగల రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో మద్దతు ఇస్తారని ఆయన గుర్తు చేశారు. మాదిగల రిజర్వేషన్లపై ఇప్పటి వరకు వేసిన కమిషన్లన్నీ అనుకూలంగా తీర్పు ఇచ్చిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా దృష్టికి తీసుకొచ్చారు. కాంగ్రెసు అధికారంలో ఉన్న సమయంలో సైతం ఉషా మేర కమిషన్ ఇచ్చిన తీర్పు ఈ సందర్భంగా ఉదాహరించారు. ఏబిసిడి వర్గీకరణ బిల్లు అమల్లోకి రావాలంటే కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడమే ఏకైక మార్గమని ఆయన అన్నారు. గతంలో ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు సైతం అనేకసార్లు ఏబిసిడి వర్గీకరణ అవసరమని చెప్పడం ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఏబీసీడీ వర్గీకరణ బిల్లుపై తక్షణం కార్యాచరణ మొదలు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ మర్రి జనార్దన్ రెడ్డి బిజెపి నాయకులు ఏలేని సుధాకర్ రావు మంగి విజయ్ దళిత జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు పి వెంకట్ స్వామి వంకేశ్వరం నిరంజన్ గుడిపల్లి నిరంజన్,జానయ్య,చంద్ర సిద్ధార్థ కూరాకుల ఆంజనేయులు పచ్చిపాల సుబ్బయ్య పాల్గొన్నారు..

నవతెలంగాణ
వనపర్తి
ఆదివారం | అక్టోబర్ 15. 2023 | www.navatelangana.com

బాద్యులు మీరే... బాద్యత మీదే

- ఇంచార్జీలను ప్రకటించిన బీఆర్ఎస్ అదిష్టానం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి



మిమ్ములను నియోజకవర్గ ఇంచార్జీలుగా ప్రకటిస్తున్నాం.ఆయా నియో జకవర్గాలలో బాద్యులు మీరే... గెలిపించే బాద్యత మీదేనంటూ...వారికి గెలిపించే బాద్యతలు అప్పగించారు. ముఖ్యంగా ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లాలో ఆరు నియోజక వర్గాలలో ఎన్నికల క్యాం పెయిన్ చేయడానికి బాద్యు లను ప్రకటించారు. గద్వాల నియోజక వర్గానికి రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ మాజీ చైర్మెన్ రాకేష్ చిరమల్లను నియ మించారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్‌రామ్‌రెడ్డిని అలంపూర్ క్యాంపెనియర్‌గా, అచ్చంపేటకు టిఎస్ ఎంప్సీ చైర్మెన్ ఇంతియాజ్ ఇసాక్‌ను రాష్ట్ర ఫుడ్ కమిటి చైర్మెన్ గోలి శ్రీనివాస్‌రెడ్డిని, కల్వకుర్తికి ఎంపీ రాములును కొల్లాపూర్,మక్తల్‌కు షాట్స్ చైర్మెన్ అంజనేయులుగౌడ్‌ను నియమించారు.

గోలికి మంచి అవకాశం

తెలంగాణ ఉద్యమ సమయం నుంచి ఉద్యమాలు చేస్తున్న గోలి శ్రీనివాస్‌రెడ్డికి ఫుడ్‌కమిటీ చైర్మెన్‌గా నియమించారు. ఇప్పుడు కల్వకుర్తి ఎలక్షన్ కాంపెయినర్‌గా నియమించారు. ఎంత ఎదిగిన ఒదిగినట్లుగా ఉండే నాయకుడు గోలికి అవకాశం రావడంతో కల్వకుర్తిలో ఆనందోత్సవాలు చేసుకుంటున్నారు. మునుముందు ఇటువంటి అవకాశాలు రావాలని నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నారు.

పోలింగ్ కేంద్రాలు శుభ్రం



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో శనివారం రాబోయే శాసనసభల ఎన్నికల దృశ్య పోలింగ్ కేంద్రాలను శుభ్రం చేసినట్లు మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలు పేర్కొన్నారు.ఇట్టి కార్యక్ర మంలో ఆయా గ్రామాల సర్పంచులు ,గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి

నవతెలంగాణ- వీపనగండ్ల

క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని ఎంపీపీ కమలేశ్వరరావు అన్నారు. మండల పరిధిలోని కొర్లకుంట గ్రామంలో పానుగంటి ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ఎంపీపీ కమలేశ్వరరావు శనివారం రోజు ప్రారంభం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శరీర దారుఢ్యాన్ని పెంచుతాయన్నారు యువత క్రీడల్ల తో పాటు చదువులో రాణించాలన్నారు. యువత గెలుపు , ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని ఆడాలని ఆకాంక్షించారు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 40 టీంలు హాజరు కావడం జరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం



పెబ్బేరు : పెబ్బేరు పురపాలక పరిధిలోని చెలిమిల్ల గ్రామంలోని శ్రీ శివాంజనేయ వేణుగోపాల స్వామి ఆలయంలో శనివారం అమావాస్య సంద ర్భంగా నియోజకవర్గ ఎన్నికల సమన్వ యకర్త ప్రమోద్ రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్ని పూజ చేశారు. అనంతరం ఆలయంలో దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల బిఆర్ఎస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలం

వీపనగండ్ల : నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలం అయిందని బిజెపి కొల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి ఎల్లనేని సుధాకర్ రావు అన్నారు. మండల పరిధిలోని గోవర్ధనగిరి, గోపాలదిన్నె గ్రామాలలో శనివారం యువ భరోసా యాత్ర గ్రామాల్లో చేరుకొకున్నది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు, అధికారం లోకి వచ్చిన వెంటనే ఉద్యోగ అవకాశాలు, నిరుద్యోగ భృతి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చి వాటిని పరిష్కరించడంలో లేదన్నారు కొల్లాపూర్ నియోజక వర్గం అభివృద్ధికి నోచుకోలేదన్నారు కేంద్ర ప్రభుత్వం సహకారంతో కల్వకుర్తి, కొల్లాపూర్ డబల్ రోడ్డు నిర్మాణ పనులు, సోమశిల బ్రిడ్జి నిర్మాణం కోసం తాను కృషి చేయడం జరిగిందన్నారు, మహిళలకు కుట్టు శిక్షణ కొల్లాపూర్ లో ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో తనకు అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అక్కల, రామన్ గౌడ్, నాయకులు శ్రీనివాస్ యాదవ్, రాకేష్ యాదవ్, నారాయణ యాదవ్, కేశవులు యాదవ్ నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

రాష్ట్ర కల్లు గీత చైర్మన్ కు సన్మానం

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో రాష్ట్ర టీపీసీసీ కల్లుగీత సంఘం రాష్ట్ర చైర్మన్ గా నియ మితులైన అమర చింత పట్టణ వాసి కేశం నాగరాజు గౌడు నుఆత్మకూరు పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం లో 35 లక్షల గీత కార్మికులు ఉన్నారని వారందరికీ ఆర్థిక, రాజకీయ పరంగా అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎలాగైతే చేతి వృత్తుల అభివృద్ధికి కురువ,గొల్ల వారికి సహాయం అందిస్తుందో అదే విధంగా గౌడ సంఘం వారికి కూడా అందిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం కెసిఆర్ ప్రభుత్వం కుల సంఘాలను నిర్వీర్యం చేస్తుందని , రాబోయే రోజులో పేద బలహీన వర్గాల వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో కోసం పథకాలను ప్రవేశపెట్టి ఓట్లను కొల్లగొట్టడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు .అదేవిధంగా నిరుద్యోగులకు వివిధ పరీక్షలు రద్దు చేయడంతో పేద బలహీన వర్గాల వారు యువకులు నిరాశకు లోనైతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, పట్టణ మాజీ సర్పంచ్ మొగిలి గంగాధర్ గౌడ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు,మండల అధ్యక్షులు పరమేష్, పట్టణ అధ్యక్షులు నల్లగొండ శ్రీను, మహిళా మండల అధ్యక్షురాలు విజయలక్ష్మి ,అమరచింత మండల అధ్యక్షులు కేజీ మహేంద్రరెడ్డి, బీసీ , ఎస్. సి.సెల్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు ,అభిమానులు పాల్గొన్నారు.

సైదమ్మ పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

వనపర్తి : దళిత మహిళ వీరపాగ సైదమ్మ పై దాడి చేసిన నిధులను కఠినంగా శిక్షించాలని కుల అసమానతుల నిర్మూలన పోరాట సమితి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేసింది. వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ఎస్సీ మాదిగ మహిళ ఈరపాగ సైదమ్మ పై దాడి చేసి తన ట్రాక్టర్ ను బలవంతంగా ఎత్తుకెళ్లిన నిందితులు మున్నూరు కాపు కు చెందిన బుక్క ఆనందు, సునీత, సాయి, అరుణ, శంకర్ లపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసి, చట్ట పరంగా శిక్షించి తన ట్రాక్టర్ తనకు అప్పగించాలని అక్టోబర్ మూడవ తేదీ నుంచి శ్రీరంగాపూర్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు ప్రారంభించిందని తెలిపారు. ఆమె నిరసన చేపట్టి నేటికి 12 రోజులవుతున్న అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఈ దీక్షలో ఈ శాంతన్న, కుల అసమాన తల నిర్మూలన పోరాట సమితి జిల్లా కన్వీనర్ ఈ గోవిందు పాల్గొని మద్దతు తెలిపారు.



కోల్లాపూర్ బిగ్‌ఫైట్

- కొల్లాపూర్ కోటలో చక్రం తిప్పేదెవరో
- స్థానిక ఎమ్మెల్యే బీరం, మాజీ మంత్రి జూపల్లి మధ్యనే గట్టి పోటీ
- ఇక్కడి నుంచి టీడీపీ, బీజేపీ,బీఎస్పీ లు సైతం పోటీ
- ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీల్చేందుకు ప్రయత్నం
- ప్రజల కోసం ప్రజల మధ్యనే ఉంటాం : సీపీఐ(ఎం) పోరాటం

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కమ్యూనిస్టుల ప్రాబల్యం కలిగిన కొల్లాపూర్ కోటలో ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా బీరం హర్ష వర్ధన్‌రెడ్డి ఉన్నారు. తిరిగి ఇక్కడి నుంచే వచ్చే ఎన్నికల్లో చక్రం తిప్పేదెరో. ఉమ్మడి జిల్లాకు సాగునీరు అందించే కొల్లాపూర్‌కు ఓ ప్రత్యేకత ఉంది. ఈ ప్రాంతాన్ని రాజ వంశీయులు పాలించిన చరిత్ర ఉంది. కృష్ణానది సమీపంలో ఉండే కొల్లాపూర్‌పై పలుపార్టీలు గురిపెట్టాయి. ఇక్కడి నుంచి ఎలాగైనా విజయం సాధించాలని పట్టుదలతో ముందుకు కదులు తున్నాయి. కాంగ్రెస్,బీఆర్ఎస్,బీజేపీ,బీఎస్పీ, ప్రజాపార్టీలు రంగంలో ఉండి గెలుపుకోసం విశ్వప్రయత్నం చేస్తున్నాయి. అయితే సమన్వయం లేకపోవడంతో ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలిపోయే అవకాశాలున్నాయని పలువురు రాజకీయ నాయకులు చేప్పారు.

కొల్లాపూర్ నియోజక వర్గానికి సురభిరాజుల చరిత్ర ఉంది. గతంలో ఈ పాంతాన్ని దశాబ్దాల పాటు సురబి వంశీయులు పరిపాలిస్తూ వచ్చారు.41 ఏడ్లు వెలమల పరిపాలన కొనసాగింది. 1952లో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజక వర్గం ఏర్పడింది.1952 నుంచి 2018 వరకు ఉప ఎన్నికలు కలుపుకొని 16 సార్లు ఎన్నికలు జరి గాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ తొమ్మిది సార్లు గెలుపొందింది. 7 మండలాలు ,133 గ్రామపంచాతీలున్నాయి. మొత్తం 2లక్షల 29వేల 399 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు లక్ష 16 వేల 975 మంది,మహిళలు లక్ష 12 వేల 420 ఉన్నట్టు అధికారులు తెలిపారు. నియెజక వ్యాప్తంగా ఏడు మండలాల్లో కులాల వారిగా జనాభా ఎస్సీలలో మాల, మదిగ జనాభా 25 శాతం,బీసీలు 40శాతం,ఎస్టీ 10 శాతం,ఉన్నారు. అదేవిధంగా ఓసీలు 15 శాతం ,ముస్లిం 8 శాతం ,క్రైస్తవులు 2 శాతం జనాభా ఉంది. 1952 లో జరిగిన మొదటి ఎన్నికల్లో అనంత రాంచంద్రారెడ్డి సోషలిస్టు కమ్యూనిస్టు పార్టీ నుంచి గెలుపొందారు. 1967లో నరసింహరెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందారు. 1999, 2004, 2009,2012,2014, లో జరిగిన ఎన్నికల్లో జూపల్లి కృష్ణారావు 19 సంత్సరాలు ఎమ్మెల్యే కొనసాగారు. కొల్లాపూర్ నుంచి మూడు దశాబ్దాపాల పాటు ప్రాతినిధ్యం వహించిన మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు 2018లో కాంగ్రెస్ అభ్యర్థి బీరం హర్షవర్ధన్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. మూడు నెలలు తిరగకుండానే బీరం బీఆర్ఎస్‌లో చేరిపోయారు.అధికార బీఆర్ఎస్ పార్టీలో తనకు ప్రాధాన్యత లేదన్న కారణంతో జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ కుండువా కప్పుకున్నారు.అయితే మొన్నటి వరకు కాంగ్రెస్‌లో ఉన్న రంగినేని అభిలాష్‌రావు జూపల్లి విధానం నచ్చకపోవడంతో తిరిగి సొంతగూడు బీఆర్ఎస్‌లోకి చేరి పోయారు. ఇతని స్థానంలో మరో ఎన్ఆర్ఐ కొత్త కళ్యాణ్‌రావు కృష్ణారావు పక్షాన చేరిపోయాడు. మరో నాయకుడు నక్క వేను గోపాల్ సైతం కృష్ణారావుకు మద్దతు ఇస్తున్నాడు.ఓబీసీ సెల్ జాతీయ కోఆర్డినేటర్ కాంగ్రెస్‌లో ఉంటూ..కృష్ణారావుకు మద్దతుగా ఉన్నా.. ఆయన బీసీ అయిన తనకే టికెట్ ఇవ్వాలని కోరుతున్నారు. టికెట్ ఇవ్వకపోతే కృష్ణారావుకే తన మద్దతు ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్కాలర్ స్కూల్ యజమాని రాముయాదవ్ జూపల్లికి అండగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో అత్యధిక సీట్లు సాదించి అధికార పార్టీకి జలక్ ఇవ్వాలన్న తలంపుతో ఆయన పావులు కదుపుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలే తనను గెలిపిస్తాయన్న దీమా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఉన్నారు.ఇతనిపై నియోజకవర్గంలో అనేక విమర్శలు ఉన్నాయి. ఇతనికి మాజీ కాంగ్రెస్ నాయకులు రంగినేని అభిలాష్‌రావు మద్దతు సంపూర్ణంగా ఉంది.టికిట్ రాకుంటే.. సింగిల్ విండో చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి సైతం బీరంకు అండగా ఉండే అవకాశాలున్నాయి. బీజేపి నుంచి ఎల్లేని సుదాకర్‌రావు పోటీ పడుతున్నారు. ఇతనికి గతం కంటే ఓట్లు తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి. టీడీపీ నుంచి పగడాల శ్రీనివాసులు, బీఎస్పీ నుండి శేఖరయ్య, ప్రజాపార్టీ నుండి బింగి సోమన్నలు తలపడనున్నారు. ఇక కాంగ్రెస్‌లో ఉండి గత నాలుగేళ్లగా పనిచేస్తున్న జగదీశ్వర్‌రావుకు అదిష్టానం టికెట్ నిరాకరించింది. దీంతో ఆయన స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇతనికి ఎంపీపీ సోమేశ్వరరావు, గౌరారం వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సుధారాణిలు మద్దతు ఇచ్చే అవకాశాలున్నాయి.

వామపక్ష ఓట్లు కీలకం



కొల్లాపూర్ నియోజకవర్గం మొదటి నుంచి అభ్యుదయ వాదుల నిలయంగా ఉంది. ఇక్కడ సీపీఐ(ఎం)కు మంచి పట్టు ఉంది. గెలు పోటములకు సీపీఐ(ఎం) కీలకం కానున్నది. అనేక ఉద్యమాలు చేసిన పార్టీకి ప్రజలకు అభిమానముంది. సీపీఐ(ఎం)కు ప్రజా సంఘాలు, మేధావులు, పలు ప్రజా సంఘాల మద్దతు ఉంది.

శివవర్మ, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, కొల్లాపూర్

వనపర్తి అభివృద్ధికి అండగా నిలవండి : మంత్రి



నవ తెలంగాణ -వనపర్తి

వనపర్తి అభివృద్ధికి అండగా నిలవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నియోజకవర్గ ప్రజలను కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో తోట మహేష్ ఆధ్వర్యంలో బీజేపీ నుండి 25 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి నిరంజన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి మద్దతిచ్చి గెలిపించాలని కోరారు. 60 ఏండ్లలో అన్ని పార్టీలు తెలంగాణను ముంచినవేనని ఆవేదన వ్యక్తం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం మూలంగా రెండు తరాల భవిష్యత్ ను కోల్పోయామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వందేళ్ల భవిష్యత్ కు గట్టి పునాది వేసుకున్నామని మంత్రి చెప్పారు. సంక్షేమ, అభివృద్ధి రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. కేసీఆర్ పాలన దేశానికి దిక్సూచిలా నిలుస్తున్నదన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, విద్యుత్తు, ఉపాధి రంగాల్లో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. ప్రజల ఆశీస్సులతో మూడోసారి అధికారంలోకి బీఆర్ఎస్ వస్తుందనే ధీమాను వ్యక్తం చేశారు.

రాజనగరం ఆలయంలో ప్రత్యేక పూజలు

జిల్లా కేంద్రంలోని రాజనగరం లోని రామకృష్ణేశ్వర స్వామి దేవాలయం లో అమావాస్య





సందర్భంగా రుద్ర సహిత చండి హెూమం లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సింగిరెడ్డి వాసంతి దంపతులు పాల్గొన్నారు. ముందుగా శనీశ్వర స్వామికి నవ్వులతో అభిషేకం, రాహువు, కేతువులకు గంగాభిక్షేమం, శివాలయంలో శివలింగం కు ప్రత్యేక పూజ కార్యక్రమం, అభిషేక కార్యక్రమంను నిర్వహించారు. అనంతరం రుద్ర సహిత చండి హెూమంలో మంత్రి దంపతులు పాల్గొని హెూమం చేశారు. మంత్రి వెంట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, పట్టణ ఇంచార్జి అరుణ్ ప్రకాష్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ విజయ్, గొర్రెల కాపరుల జిల్లా అధ్యక్షుడు కురుమూర్తి యాదవ్, కౌన్సిలర్లు నాగన్న యాదవ్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆవుల రమేష్, నాయకులు తిరుమల్, గోపాల్, శ్రీనివాస్ గౌడ్ , కుమార్, తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు



నవతెలంగాణ- వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని స్కాలర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి ఆటపాటలతో వేడుకలను నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండగది ఒక ప్రత్యేకతని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధించే, పూజించే అరుదైన సాంప్రదాయం ఒక్క తెలంగాణలోనే ఉండడం విశేషమన్నారు.

నేటి దళిత సమిత్ రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి



ఆత్మకూరు : హైదరాబాదులోజరుగు రాష్ట్ర దళిత సమ్మి ట్ ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు యస్.అజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు హైదరా బాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ రాష్ట్ర దళిత సదస్సు నిర్వహించనున్నామని తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా దళిత ఉద్యమ నేత మల్లెపల్లి లక్ష్మయ్య.అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ఆలిండియా ప్రధాన కార్యదర్శి బి. వెంకట్.గార్లు ముఖ్యఅతిథిగా ఈ దళిత సమ్మిట్ కు హాజరు కానున్నారని వివరించారు. దేశంలో నరేంద్ర మోడీ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత రాజ్యాంగ హక్కులపై దాడిని తీవ్రతరం చేశారని అన్నారు దళితుల గిరిజ నులపై సామూహిక దాడులు అత్యాచారాలు పాల్పడుతున్న వారికి రక్షణగా నిలబడే బిజెపి ప్రభుత్వం విధానాలను నిరసించాలని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ దేశ వ్యాప్తంగా అమలు చేయా లన్నారు. తెలంగాణ రాష్ట్రం మాదిరిగా దేశ వ్యాప్తంగా దళిత బంధు పథకాన్ని విస్తరించాలని. ప్రైవేట్ రంగంలోని రిజ ర్వేషన్లను అమలు చేయా లని. దళితుల నుంచి అక్ర మంగా లాక్కున్న అసె _న్మెంట్ భూములను తిరిగి దళితులకే అప్ప గిం చాలనే డిమాండ్లతో ఈ దళిత సమ్మిట్‌ను నిర్వహి ంచ నున్నట్లు ట్లు తెలిపారు. కావున దళితులు గిరిజ నులు ప్రజా సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ దళిత సమ్మిట్ ను విజ య వంతం చేయాలని చేశారు.

ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వ్యక్తి పై కేసు నమోదు



నవతెలంగాణ -వనపర్తి

ఎన్నికల నియమావళిని ముల్లంగిస్తూ దాదాపు వేల మందితో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామంలో ఈనెల 10వ తేదీన పెబ్బేరు మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాములు ఎన్నికల నియమాలు ఉల్లంఘించి పాతపల్లి గ్రామంలోని చింతల హనుమాన్ దేవాలయం దగ్గర ఎక్కువ మందితో దాదాపు 2000తో పండగ నిర్వహించి బోజనాలు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి నిరంజన్ రెడ్డి మీటింగ్ కు హాజరై చివరి పది నిమిషాలు ప్రసంగించారని తెలిపారు. ఈ సందర్భంగా పాతపల్లి, నాగసాన్పల్లి, ఇతర గ్రామస్తులు సుమారు 2,000 మంది హాజరయ్యారన్నారు. ఎన్నికల నియమావళి అతిక్రమించి మీటింగ్ ఏర్పాటు చేసినందుకు పెబ్బేర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిపై కేసు నమోదు చేయాలని రిటర్నింగ్ అధికారి ఆదేశాల మేరకు 13వ తేదీన ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ 1 ఇంఛార్జి బి.పి. ప్రసాద్ ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు పెబ్బేరు పోలీస్ స్టేషన్ లో రాములుపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ వెల్లడించారు. పెబ్బేరు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా రాములు ఆ సభకు ప్రాతినిధ్యం వహిస్తూ ఓటర్లను ప్రభావితం చేసే విధంగా వ్యవహరించారన్నారు. (ప్రివెన్షన్ ఆఫ్ మిస్ యూస్ యాక్ట్) 1988 సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

టిఎస్పిఎస్సి బోర్డును వెంటనే రద్దు చేయాలి

- తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు యంఏ ఖాదర్ పాష



వనపర్తి : టీఎస్పీఎస్సీ బోర్డును వెంటనే రద్దు చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు ఎంఏ ఖాదర్ పాష రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాష తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య ఉద్యోగ వ్యవస్థ వినాశనమైందని పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరగడం వల్ల అనేక మంది విద్యార్థులు నష్టపోతున్నారని టీఎస్పీఎస్సీ బోర్డు వల్ల నష్టపోయిన విద్యార్థులకు నిరుద్యోగులకు భరోసా కల్పించాలని వెంటనే టిఎస్పిఎస్సి బోర్డును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగం రాదేమో అని ఆవేదనతో మనస్థాపానికి గురైన నిరుద్యోగి ప్రవళిక ఆత్మహత్య ప్రభుత్వ హత్యగా భావిస్తూ ప్రవళిక కుటుంబానికి పది లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలన్నారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత టెస్టు క్వాలిఫై అయినా ప్రవళిక డీఎస్సీ ని వాయిదా వేయడం వల్లనే అనేకమంది నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈప్రభుత్వ పాలనలో సమయపాలన పాటిం చకుండా ఇష్టానుసారంగా తేదీలను ప్రకటించి విద్యార్థుల జీవితాలను నాశనం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దించే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. డీఎస్సీలో భాగంగా 13500 ఉద్యోగాలను ఇవ్వకుంటే అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని అన్నారు. వెంటనే టిఎస్పిఎస్సి బోర్డును రద్దుచేసి కొత్త చైర్మన్ ను నియమించాలని ఖాదర్ పాష ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రవళిక ది ఆత్మహత్య కాదని, ప్రేమ వ్యవహారమే కారణమని సెంట్రల్ జోన్ డీసీపీ వెంకటేశ్వర్లు చెప్పడం చాలా దురదృష్టమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవళిక ఆత్మహత్య ఘటనపై సిబిఐతో విచారణ చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి టౌన్ అధ్యక్షుడు రఘు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

70 ఎమ్మెల్యే సీట్లలో మహిళాధిక్యం

- 50 శాతం రిజర్వేషన్ ఇవ్వాలి
- భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సృజన



వనపర్తి : తెలంగాణ రాష్ట్రంలో 70 ఎమ్మెల్యే సీట్లలో అత్యధికంగా మహిళలు ఉన్నారని, దేశంలోనూ ఇదే పరిస్థితి ఉందని రిజర్వేషన్ 50 శాతానికి పెంచాలని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సృజన డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రం లిటిల్ బర్డ్స్ పాఠశాల ఆవరణలో సమాఖ్య జిల్లా రెండో మహాసభ శనివారం నిర్వహించారు. సభకు పి. కళావతమ్మ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సృజన మాట్లాడుతూ రాజకీయాల్లో మహిళల పాత్ర పెరగాలని, చైతన్యంతో ముందుకు రావాలన్నారు. అప్పుడే దేశం పురోగమిస్తుందన్నారు. రాజకీయ పార్టీలు కల్లబొల్లి కబుర్లతో మన ఓట్ల కోసం వస్తారని ఇప్పుడు ఆమోదమైన 33 శాతం రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేయాలన్నారు. అప్పుడే మహిళల కష్టాల ముగింపునకు, పురోభివృద్ధికి చట్టాలు వస్తాయన్నారు. ఆడపిల్ల ఇంట్లో నుంచి వెళ్లి ఇంటికి తిరిగి వచ్చేవరకు కుటుంబ సభ్యులు భయం భయంగా బతకాల్సిన పరిస్థితి ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణలో విఫలమయ్యాయని విమర్శించారు. అనంతరం జిల్లా అధ్యక్షురాలు పి కళావతమ్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయరాములు మాట్లాడుతూ మహిళాభ్యుదయానికి పాలకులు పనిచేయటం లేదన్నారు. మహిళలపై అఘాయిత్యాలకు తగిన శిక్షలు పడటం లేదని పోరాడాలన్నారు. మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి గీత కృష్ణవేణి, శివలీల తదితరులు వేదికరించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ కార్యదర్శి వంశీ, జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్షుడు గోపాల్, సిపిఐ నాయకులు బాలస్వామి, కుర్మయ్య, పెంటయ్య, చల్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి డీటీపీఎఫ్ రాష్ట్ర మహాసభలను

◆ డీటీఎఫ్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా

కందనూలు : అక్టోబరు 15, 16, 17 తేదీలలో రాష్ట్ర విద్యా వైజ్ఞానిక రజతోత్సవ మహాసభలు మహబూబ్‌నగర్ పట్టణంలో అన్నపూర్ణ గార్డెన్స్ భగీరథ కాలనీ, భూత్పూర్ రోడ్డు యందు నిర్వహించనున్నారు. ఈ మహాసభల లో విద్యారంగంలో వస్తున్న నూతన ధోరణులు, పరిణామాలు, విద్యరంగా, వృత్తి సమస్యలు సామాజిక అంశాలపై దేశంలోని రాష్ట్రంలోని ప్రావీణ్యంగల వక్తలు విద్యావేత్తలు, అధ్యాపకులు మూడు రోజుల సభలలో సందేశం ఇస్తారు. డా.వికాస్ గుప్తా : జాతీయ విద్యా విధానం 2020-ఉన్నత విద్యారంగంలోని సవాళ్లు, ఎన్.వేణుగోపాల్ సంక్షుభిత సమాజంలో రాజకీయ, ఆర్థిక పరిస్థితులు, కన్నెగంటి రవి వ్యవసాయరంగం-రైతాంగ ఉద్యమాలు, జి.హరగోపాల్ ప్రభుత్వాల పాలనలో ప్రజల హక్కులు, కె.శ్రీనివాస్ ప్రజాస్వామ్యంలో ప్రసార మాధ్యమాల పాత్ర, ప్రొ.కాత్యాయనీ విద్మహే సాహిత్యం-మహిళలు, పి.వరలక్ష్మి సాంస్కృతిక రంగంలో తిరోగమన ధోరణులు, డి.రమేశ్ పట్నాయక్ జాతీయ విద్యా విధానం-2020-పాఠశాల విద్యారంగంలోని సవాళ్లు, కె.లక్ష్మినారాయణ కార్పోరేటీకరణలో దళితులు, ఆదివాసీలు వారి సందేశ పాఠాలు వినడానికి, అవగాహన చేసుకోవడానికి ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, విద్యార్థులు రాష్ట్ర విద్యా మహాసభలకు తరలిరావాలని సారథ్యం డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఉమ్మడి మహబూబ్‌నగర్ విజ్ఞప్తి చేశారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

పెద్దకొత్తపల్లి : మండలం పరిధిలోని మారేడుమాన్‌దిన్నే గ్రామానికి చెందిన వజ్రాల దస్తగిరి మృతి చెందాడు. విషయం మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూపల్లి కృష్ణారావు తెలుపగా ఆయన వెంటనే స్పందించి దస్తగిరి మృతి పట్ల ప్రగాఢ సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులకు అందజేయలని తెలపగా శనివారం మృతుని ఇంటికి వెళ్లి ప్రగాఢ సానుభూతిని తెలిపి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో మేకల చంద్రయ్య, మాజీ ఎంపీటీసీ తమటం వెంకటస్వామి గౌడ్, ఎంపీటీసీ మంగమ్మ, అమృ నాయక్, మాజీ సర్పంచ్ అరవింద్, కో ఆప్షన్ సభ్యుడు కందికొండ బాలస్వామి, వార్డ్ సభ్యులు మహేష్ నాయక్, చెటమోని రేణుక రాము, తెలుగు సంఘం అధ్యక్షుడు పెబ్బేటి రెణయ్య, యాదవ్ సంఘం అధ్యక్షుడు శంకర్ యాదవ్, గ్రామ మాజీ అధ్యక్షుడు చిన్న బాలయ్య సందు జగన్, మేకల శంకరయ్య, మేకల సుధాకర్, సందు సత్యం, పెబ్బేటి అంజి, పెబ్బేటి మోహన్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..



వంగూరు : బీఆర్ఎస్ అభివృద్ధి చేసిన పనులను చూసి వంగూరు మండలంలోని ఉల్పరా గ్రామానికి చెందిన కొంతమంది యువకులు శనివారం ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల మైనారిటీ కోశాధికారి ఫజారుద్దీన్, చిన్నపెల్లి కాసిం, గుండె మౌని శేఖర్ యాదవ్ బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సహదేవ్, మాజీ ఉపసర్పంచ్ రమేష్ గౌడ్, గౌస్, బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు.

కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



కందనూలు : నాగర్‌కర్నూల్ పట్టణంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ గౌడ్ అనారోగ్యంతో మరణించడంతో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి వారి ఇంటికి వెళ్ళి శ్రీనివాస్‌గౌడ్ పార్థివ దేహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఆయన మరణం పట్ల సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిదులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ ప్రచార సభ

వెల్దండ : నేడు భైరాపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి నిర్వహిస్తున్న గడప, గడపకు కాంగ్రెస్ 6గ్యారంటీ పథకాల ప్రచార సభలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శనివారం మండల కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్, కాంగ్రెస్ నాయకులు యువ నేత సంజీవ్ యాదవ్, పర్వత్ రెడ్డి, మట్ట వెంకటయ్య గౌడ్‌లు అన్నారు. ఈ సందర్భంగా మోతిలాల్ నాయక్, నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక, అవినీతి పాలనను అంతమొదించే దిశగా ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని తెలిపారు. స్వరాష్ట్ర కాంక్షను నెరవేర్చి న సోనియా గాంధీకి కృతజ్ఞతగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అఖండ మెజార్టీతో గెలిపించి సత్తచాటాలని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళి కాంగ్రెస్‌ని విజయపథంలో నడిపిం చేందుకు కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేసేందుకు సిద్ధంగా ఉండాలని వారు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ర శ్రీను, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మధుసూధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్, నారాయణ నాయక్, మీసాల అంజయ్య, కొమ్ము అంజయ్య, అరుణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవళికది ఆత్మహత్య కాదు..
కేసీఆర్ ప్రభుత్వం చేసిన హత్య

◆ కాంగ్రెస్ నాయకులు చింతల మనోహర్ రెడ్డి



ఊరుకొండ : నిరుద్యోగ విద్యార్థిని ప్రవళికది ఆత్మహత్య కాదని.. కేసీఆర్ ప్రభుత్వం చేసిన హత్య అని కాంగ్రెస్ మండల నాయకులు చింతల మనోహర్ రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్ష వాయిదా పడడంతో తీవ్ర మనస్థాపానికి గురై విద్యార్థిని ప్రవల్లిక ఆత్మహత్యకు పాల్పడడం అత్యంత బాధాకరమని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని కాంగ్రెస్ మండల నాయకులు చింతల మనోహర్ రెడ్డి తెలియజేశారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే పోటీ పరీక్షలు నిర్వహించకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడం వల్లే నిరుద్యోగ యువత ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవల్లిక చావుకు పూర్తి బాధ్యత కేసీఆర్ ప్రభుత్వమే వహించాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువత ఆత్మస్థైర్యాన్ని కోల్పోవద్దని మనోహర్ రెడ్డి వేడుకున్నారు.

కల్వకుర్తిలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

◆ కాంగ్రెస్ అభ్యర్థిగా కసిరెడ్డి నారాయణరెడ్డి
◆ అధికార పార్టీ అభ్యర్థిగా జైపాల్ యాదవ్
◆ బీజేపీ అభ్యర్థిగా తల్లోజు ఆచారి
◆ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఎన్నికల బరిలో ఉంటారా..?



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. అధికార పార్టీ ఎమ్మెల్సీగా ఉన్న కసిరెడ్డి నారాయణరెడ్డి ఆ పార్టీకి రాజీనామా చేసి ఇటీవల కాంగ్రెస్‌లో చేరడంతో నియోజకవర్గంలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. నిన్న మొన్నటి వరకు కాంగ్రెస్‌ని పట్టించుకోని ప్రజలు కసిరెడ్డి నారాయణరెడ్డి రాకతో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. కాంగ్రెస్ నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పార్టీ బలోపేతం కోసం కృషి చేసినప్పటికీ ఆయనకు టికెట్ ఇచ్చే విషయంలో వంశీచంద్ రెడ్డి అడ్డంకులు సృష్టించినట్లు ప్రచారం సాగుతుంది. అధికార పార్టీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేరు ఖరారు కాగా.. కాంగ్రెస్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి పేరు దాదాపు ఖరారు అయినట్లు సమాచారం. మరోసారి బీజేపీ అభ్యర్థిగా తల్లోజు ఆచారి ఎన్నికల బరిలో నిలువ నున్నారు. కాంగ్రెస్‌లో కొనసాగుతున్న ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కాంగ్రెస్ టికెట్ రాని పక్షంలో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలవాలని భావిస్తు న్నట్లు సమాచారం. ఆయన ఎన్నికల బరిలో ఉంటారా లేదా అనే విషయం తేడాల్సి ఉంది.

-నియోజకవర్గంలో త్రిముఖ పోటీ జరిగే అవకాశముంది..

కల్వకుర్తి నియోజకవర్గంలో ఈసారి త్రిముఖ పోటీ నెలకొనే అవకాశముంది. కసిరెడ్డి నారాయణరెడ్డి, జైపాల్ యాదవ్, ఆచారి లకు త్రిముఖ పోటీ నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకవేళ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిస్తే పోటీ మరింత రసవత్తరంగా మారే అవకాశముంది. ఆయన పోటీలో ఉంటే మూడు పార్టీల ఓట్లు చీల్చే అవకాశముంది.

-జైపాల్ యాదవ్ వైఫల్యాలే ప్రధాన అస్త్రాలుగా ప్రచారం..

ఐదు సంవత్సరాలుగా అధికార పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగిన జైపాల్ యాదవ్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు కాంగ్రెస్‌తోపాటు మిగతా పార్టీల నాయకులు సిద్ధమవుతున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించడంతో వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు సిద్ధమవుతున్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, కల్వకుర్తి, ఆమనగల్లులో 100 పడకల ఆస్పత్రి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, దళితబంధు, బీసీబందు, గృహలక్ష్మి, మైనార్టీ బందు లాంటి పథకాలలో చోటు చేసుకున్న అక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. దళితబంధు పథకం విషయంలో అధికార పార్టీకి చెందిన వారికే లబ్ధి చేకూరిందనే విషయంలో మిగతా దళితులు అధికార పార్టీపై ఆగ్రహంతో ఉన్నారు. ఈ అంశాన్ని సొంతం చేసుకునేందుకు మిగతా పార్టీల నాయకులు సిద్ధమవుతున్నారు.

-అభివృద్ధి కార్యక్రమాలే శ్రీరామరక్ష అంటున్న అధికార పార్టీ నాయకులు..

ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే అధికార పార్టీకి శ్రీరామరక్షగా మారుతాయని అధికార పార్టీ నాయకులు ధీమాతో ఉన్నారు. రైతు బంధు, రైతు బీమా, మిషన్ భగీరథ, దళితబంధు, వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్లు తదితర పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు అధికార పార్టీ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు.

-నరేంద్ర మోడీ చేపట్టిన పథకాలతో బీజేపీ నాయకుల ముందుకు..

ప్రధాని నరేంద్ర మోడీ గత పది సంవత్సరాలుగా దేశం అభివృద్ధి కోసం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి ఓట్లు అడగాలని బీజేపీ నాయకులు నిర్ణయించుకున్నారు. వాటితో పాటు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు సిద్ధమవుతున్నారు. మొత్తం మీద కల్వకుర్తి నియోజకవర్గంలో ఈసారి అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. నియోజకవర్గంలో రాజకీయంగా ముందు ముందు ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో వేచి చూడాలి.

పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి

◆ తెలంగాణ రైతు సంఘం డిమాండ్

నవతెలంగాణ-కందనూలు

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ద్వారా నాగర్‌కర్నూల్ జిల్లాలో పత్తి కొను గోలు కేంద్రాలు ప్రారంభించి ప్రతి రైతు నుంచి మద్దతు ధరకు పత్తిని కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ జిల్లాలో పత్తి అధికంగా సాగైందని వర్షాలు తక్కువ ఉన్నందున దిగుబడి తగ్గిందన్నారు. ప్రస్తుతం రైతులు పత్తిని ప్రైవేటు వ్యాపారస్తు లకు తక్కువ ధరకు అమ్మి మోసపోతున్నారని వెంటనే జిల్లాలో అన్ని ప్రభుత్వ మార్కెట్లలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. పత్తికి క్వింటాలకు 12వేలు మద్దతు ధర ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు విత్తనాలు, ఎరువులు కూలీల పెట్టుబడి ఖర్చులు అధికమైనందున ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర సరిపోదని, 12వేలు మద్దతు ధర చెల్లించి రైతుల నుంచి నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. ప్రభుత్వం జిల్లాలో నష్టపోయిన పంటలను పరిశీలన చేసి జిల్లా రైతాంగానే ఆదుకోవాలన్నారు. ఇప్పటికే పత్తిని రూ.5వేల నుంచి రూ.6,500 వరకు ప్రైవేట్ వ్యాపారస్తులు కొనుగోలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్వహించిన మద్దతు ధర రూ.7020 కూడా రైతులకు దక్కకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన లక్ష రుణమాఫీ అందక చాలామంది రైతులు అవస్థలు పడుతున్నారని, అర్హులైన ప్రతి రైతుకు లక్ష రుణమాఫీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వానికి రైతాంగం తగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు సి.బాల్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వి.వెంకటేష్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యేల సిఫార్సుపై వచ్చిన సీఐ ఎస్‌ఐల పరిస్థితి ఏమిటి..?

◆ ఎన్నికల అధికారులు వారిని బదిలీ చేయరా

కల్వకుర్తి టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేలు చెప్పిన వ్యక్తులకే డీఎస్పీ, సీఐ, ఎస్సై పోస్టులలో వారికి అనుకూలమైన వ్యక్తులను బదిలీ చేశారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న ఐపిఎస్ అధికారులను ఎన్నికల సంఘం బదిలీ చేసింది. నియోజక వర్గాలలో సైతం ఎమ్మెల్యేలు సిఫార్సు చేసిన డీఎస్పీ, సీఐ, ఎస్సైలు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. వారి విషయంలో ఎన్నికల అధికారులు ఇప్పటికి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఉమ్మ డి జిల్లా వ్యాప్తంగా స్థానిక ఎమ్మెల్యేలు తమ సామాజికవర్గానికి చెందిన వారిని ఎస్‌ఐలు, సిఐలుగా బదిలీ చేయించుకొని నియమించుకున్నారు. వారు నియోజకవర్గంలో ఎమ్మెల్యేలకు అనుకూలంగా పనిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలలో వారు యధావిధిగా విధులు నిర్వహిస్తే అధికార పార్టీ ఎమ్మెల్యేలకు అనుకూలంగా పని చేసే అవకాశం ఉందన్న అభిప్రాయం పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసేందుకు కాంగ్రెస్, బీజేపీ నాయకులు సిద్ధమవుతున్నారు. కొంతమంది ఎమ్మెల్యేలు ఎస్సై పోస్టుకు రూ.10లక్షలు, సీఐ పోస్టుకు రూ.15లక్షలు తీసుకొని వారికి అనుకూలమైన స్థానంలో పోస్టింగ్ ఇప్పించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎమ్మెల్యేల సిఫార్సుపై వచ్చిన పలువురు ఎస్సైలు, సిఐలు డబ్బు సంపాదన ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ఆరోపణల నేపథ్యంలో ఎన్నికల విధుల నుంచి వారిని తప్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. ఎన్నికల సంఘం అధికారులు ఈ విషయంలో ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ఊరుకొండ : మండల పరిధిలోని ఊరుకొండ పేట గ్రామానికి చెందిన బుడమ గోవిందు(82) అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం ఊర్కొండ పేట్ మాజీ సర్పంచ్ కృష్ణగౌడ్ ద్వారా తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ అంత్యక్రియల కోసం బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయం మాజీ సర్పంచ్ ద్వారా మృతుడి కుమారుడు బుడుమ జంగయ్యకు అందజేశారు. కార్యక్రమంలో ఆంచోజు రాజేష్ చారీ, యాదయ్య గౌడ్, జంగిటి శ్రీశైలం, కప్పెర చందు, తిరుమణి బాలుగౌడ్, ఆలకుంట మల్లేష్, ఎండి.యూసుఫ్, జంగిటి బస్మయ, జంగిటి జంగయ్య, వెంకటయ్య పోలే జంగయ్య, కొమ్ము ఆంజనేయులు, టప్పేట నరసింహ పాల్గొన్నారు.

ఇంటింటికి బీఎస్పీ ప్రగతి భవన్‌కు ఆర్ఎస్‌పీ



నవతెలంగాణ-కొల్లాపూర్

కొల్లాపూర్ పట్టణంలోని పలు వార్డులలో ఇంటింటికి బీఎస్పీ ప్రగతి భవన్‌కు ఆర్ఎస్‌పి కార్యక్రమంలో భాగంగా బీఎస్పీ అధికారంలోకి వస్తే ఆ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో తూచా తప్పకుండా అమలు చేస్తామని బీఎస్పీ కొల్లాపూ ర్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ శేఖరయ్యా, వారి బృందం ప్రజలకు వివరించింది. వాటిలో పేదలకు ఎకరం భూమి (మహిళల పేరు మీద), ఉచిత వైద్యం, బెల్టు షాపుల రద్దు, అసైన్డ్ భూములకు పూర్తి హక్కులు, పోడు భూములకు పట్టాలు, పేదలకు 10 లక్షల రూపాయలతో డబుల్ బెడ్ రూములు, బీసీలకు చట్టసభల్లో 70 శాతం సీట్లు, మండలానికి అంతర్జాతీయ స్థాయి స్కూలు, ఐదేళ్లలో 10లక్షల ఉద్యోగాలు, ప్రతి కుటుంబంలో ఇద్దరికీ పెన్షన్లు ఇస్తామని ప్రజలకు వివరించారు. అదేవిధంగా గత పాలకులు ఈ కొల్లాపూర్ ప్రజలకు చేసింది ఏమి లేదని ఆయన అన్నారు. ఎన్నికలలో బీఎస్పీకి మద్దతు ఇచ్చి అధికార పీఠం ఎక్కించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ కారంగి బ్రహ్మయ్య, కొల్లాపూర్ మండల అధ్యక్షులు పోతుగంటి బాలకృష్ణుడు, ఉపాధ్యక్షులు సలాకర్ వర్మ కార్యదర్శి శంకర్, శేషు, ప్రకాష్, దాసు, శ్యామ్, రమేష్, శివ, మధు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు



నవతెలంగాణ-అచ్చంపేట రూరల్ : అచ్చంపేట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ వేడుకలను పాఠశాలలో ఘనంగా నిర్వహించామని వైస్ ప్రిన్సిపాల్ మంతటి క్రాంతి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు పోల సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంప్రదాయాలకు ప్రతీకగా హిందూ పండుగలలో బతుకమ్మ పండుగను తొమ్మిది రోజులు జరుపుకుంటారని తెలిపారు. ఈ పండుగను గౌరీ పండుగ అని కూడా అంటారన్నారు. రంగు రంగులపూలతో ఆడపడుచులు బొడ్డెమ్మను పేర్చి చప్పట్లతో బతుకమ్మ ఆడుతారన్నారు. కార్యక్రమంలో పోల సత్యనారాయ ణ, గార్లపాటి పాండురంగం, కోట భాస్కర్, సంగం నంద కిషోర్, కంచెర్ల ఆనంద్, కేతేపల్లి వెంకటేష్, ఇందిరమ్మ, ఉదయ కుమారి, స్వప్న, కృష్ణవేణి, మాధవి విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.



తిమ్మాజిపేట : బతుకమ్మ వేడుకలు మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో శనివారం మహిళలు ఘనంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు, విద్యార్థినీలు ఎంతో భక్తిశ్రద్ధలతో రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మ ఆట పాటలతో ఓరెత్తించారు. డప్పు మేళాలతో ఊరేగింపుగా శివాంజనేయ స్వామి దేవాలయం వద్దకు చేరుకొని అక్కడ బతుకమ్మ ఆడి స్థానిక ఉర చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో చిలుక మంజుల రామచంద్రారెడ్డి జల్లి రమేష్ శేఖర్ రెడ్డి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్.. తీరు ఇది



బల్మూరు : మండల పరిధిలోని అనంతవరం గ్రామంలో ఉన్న బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ శనివారం అధ్వానంగా దర్శనమిచ్చింది. ఈ విషయమై సంబంధిత పోస్ట్ మాన్లు విచారించేందుకు ప్రయత్నించిన తను విధులలో లేనట్లుగా సమాచారం. అయినప్పటికీ పోస్ట్ ఆఫీస్ తెరుచుకొని ఉండటం ఏమిటని చుట్టుపక్కల వారిని ప్రశ్నించగా.. పోస్ట్ ఆయన రాలేదు అని సమాధానం ఇచ్చారు. పోస్ట్ ఆఫీస్ నిర్వహిస్తున్న గదిలో సిమెంటు ఇతర వస్తువులు మరియు సిసి రోడ్లకు వాడే పనిముట్లను వైబ్రేటరు మొదలైన వస్తువులతో నింపేశారు. ఇదేం పోస్ట్ ఆఫీస్ అంటూ చూసినవారికి ఆశ్చర్యం కలగక మానదు.

పోస్ట్ ఆఫీస్‌లు గ్రామాలలో ఒకప్పుడు ఎంతో గౌరవంగా ఉండేవని ఇప్పుడు తమ ఉనికిని కోల్పోయి అని ఇదేం గొప్ప కాదులే ఇలా ఉండడం అని పలువురు చలోక్తు లు విసిరారు. పోస్ట్ ఆఫీస్‌లో ఇలాం టివి జరగకుండా చూడాలని మరికొం దరు అభిప్రాయ పడుతున్నారు.

అసత్యపు ప్రచారాలను నమ్మొద్దు

◆ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్
◆ మూడోసారి గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తా
◆ విలువలతో కూడుకున్న రాజకీయం నాది

నవతెలంగాణ-అచ్చంపేట రూరల్

తాను బీఆర్ఎస్‌ను విడుతున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తూ, అచ్చంపేట ప్రజలను, బీఆర్ఎస్ కార్యకర్తలను ఆయోమయానికి గురిచేస్తు, గందరగోళం సృష్టించడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని, అలాంటి అసత్యపు ప్రచారాలను, వదంతులను నమ్మవద్దని రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్ కోరారు. శనివారం తన స్వగృహంలో కొంతమంది బీఆర్ఎస్ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల ద్వారా కుట్రభావంతో తనపై అసత్య ప్రచారానికి ఒడిగొట్టారని, నాకు పార్టీ మరాల్సిన అవసరం ఏ మాత్రం లేదన్నారు. నా సుదీర్ఘ రాజకీయ ప్రయాణం అత్యంత విలువలతో సాగిందని, నేటికి సాగుతూనే ఉందన్నారు. డాక్టర్ గువ్వల బాలరాజుతోనే నా ప్రయాణం సాగుతోందనీ, వారి మూడోసారి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తూనే ఉంటాను. కావున అచ్చంపేట నియోజకవర్గ ప్రజానీకం, బీఆర్ఎస్ కార్యకర్తలు గమనించి అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజ్, గొర్ల నరసింహులు, సింగారం పెద్ద తండా సర్పంచ్ నిరంజన్, కార్యకర్తలు పాల్గొన్నారు.



డీఐజీని కలిసిన పేట ఎస్పీ యోగేష్ గౌతం

నవతెలంగాణ-నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లాకు నూతన ఎస్పీగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత యోగేష్ గౌతమ్ శనివారం జోగులాంబ జోన్ డీఐజీ ఎల్ఎస్.చౌహాన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ ఎస్పీ యోగేష్ గౌతమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించాలని, శాంతి భద్రతలు కాపాడేందుకు కృషి చేయాలన్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో డబ్బు, మద్యం ఇతరత్రా వాటిపై ఓటర్లను ప్రభావితం చేసే వస్తువులు అక్రమ రవాణా జరగకుండా చూడాలని సూచించారు.





బీఆర్ఎస్‌లో చేరికలు..

నవతెలంగాణ-ధరూర్

గద్వాల నియోజకవర్గం కెటిదొడ్డి మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు సోమిరెడ్డి, నర్సిరెడ్డి, పోతుల గోవిందు, బాటగేరి పెద్దగా తిమ్మారెడ్డి, చిన్న తిమ్మారెడ్డి, రాఘవేంద్ర, గోపి, రాజు, బీరప్ప, రమేష్, రవి, రంగస్వామి, గోవిందు, ప్రతాప్, రాముడు, అంజి, రాముడు, గోవిందు, లక్ష్మన్న, అంజన్నప్ప, గోవిందు శనివారం తెలంగాణ ప్రభుత్వాన్ని కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుపచుటకు బీఆర్ఎస్‌లోకి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రాజశేఖర్, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, బీఆర్ఎస్ అధ్యక్షుడు ఉరుకుందు, రైతు బంధు సమితి అధ్యక్షుడు హనుమంతు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్ రాములు, చక్రధర్ రావు, శేఖర్ రెడ్డి, రాజేష్, తిమ్మారెడ్డి, పవన్ రెడ్డి, యుగంధర్ గౌడ్, నర్సిరెడ్డి, నారాయణరెడ్డి, రంగనాథ్, మండల యూత్ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం



మల్దకల్ : మండల పరిధిలోని చర్ల గార్లపాడు గ్రామంలో 43వ రోజు నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. వచ్చే ఎన్నికల్లో గద్వాల నియోజకవర్గం నుండి పోటీ చేస్తామని ఈ సందర్భంగా గద్వాల ప్రజలు అవకాశం ఇచ్చి గద్వాల కోటపైన బహుజన జెండాను ఎగరేయటానికి ప్రతి ఒక్కరూ కృషిచేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వాహనం తనిఖీ

- సహకరించిన ఎమ్మెల్యే తనయుడు



ధరూర్ : గద్వాల నియోజకవర్గంలోని కేటిదొడ్డి మండలం పాతపాలెం గ్రామం నుంచి తిరిగి వస్తున్న సందర్భంలో సంగాల పార్క్ దగ్గర తెలంగాణలో ఎన్నికల నేపథ్యంలో వాహనాలను పోలీసులు తనిఖీ చేస్తుండగా ఎమ్మెల్యే తనయుడి వాహనాన్ని సైతం పోలీసులు తనిఖీ చేయడానికి రాగ వాహనాన్ని తనిఖీ చేయించారు.

కృష్ణ పెద్దమ్మకు ఘన నివాళి



ధరూర్ : గద్వాల నియోజకవర్గం కెటి.దొడ్డి మండల పరిధిలోని పాతపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ కృష్ణ పెద్దమ్మ పకీరమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న మృతి చెందారు. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయిసాకేత్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆమె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంటనే మన్నాపురం సర్పంచ్ మహబూబ్, బీఆర్ఎస్ నాయకులు వెంకటన్నగౌడ్, ఆంజనేయులు, నవీన్ రెడ్డి, వెంకటేష్ నాయకులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి తిరుపతయ్య పరమార్శ



ధరూర్ : గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రానికి చెందిన మాల వెంకటేష్ అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట శ్రీనివాసులు, రవీందర్, రవి, దెవన్న, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, సత్యన్నా, సవరప్ప తదితరులు ఉన్నారు.

మాల వెంకటేష్‌కు గద్వాల ఎమ్మెల్యే నివాళి



ధరూర్ : గద్వాల నియోజకవర్గం ధరూర్ మండల కేంద్రము చెందిన మాల వెంకటేష్ గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమెహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, జడ్పిటిసి రాజశేఖర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్ రాములు, శ్రీనివాస్ రెడ్డి, విక్రమ్, సింహారెడ్డి, డిఆర్.శ్రీధర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యాత్మక ప్రాంతాలపై దృష్టి సారించాలి

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నవతెలంగాణ-నారాయణపేట టౌన్

నారాయణపేట జిల్లా ఏర్పడిన నాటి నుండి మొదటి సారి జిల్లాలో జరిగే సాధారణ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేటట్లు చూడాలని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులతో శనివారం ఉదయం వీడియో కాఫరెన్స్ హాల్‌లో మండలాల వారీగా నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే శాసన సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ముందస్తుగా ఓటర్లకు ప్రలోభాలు చేసి ప్రభావితం చేసే వ్యక్తులపై దృష్టి సారించాలని, ఈవీఎంలపై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలని, ఎన్నికల





సమయంలో ఎలాంటి సమస్య ఎదురైన తమంతట తామే సరిచేసుకునే స్థాయికి చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. సివిజిల్ యాప్‌పై ఓటర్లకు అవగహన కల్పించాలన్నారు. సెక్టోలర్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాల స్థితి గతులపై ఆరా తీశారు. కేంద్రాలలో మాలిక సదుపాయాల ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో ఓటర్లకు ఇబ్బంది కలగకుండా, సిబ్బందికి ఇబ్బందులు గురికాకుండా ఏర్పాటు చేయాలన్నారు.

పోలింగ్ బూత్ వద్ద అన్ని రకాల ఏర్పాట్లు చేయాలి

- జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

నవతెలంగాణ -క్రిష్ణా

త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఆయా శాఖల అధికారులు అందుబాటులో ఉండి పోలింగ్ బూతుల వద్ద అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. శనివారం కృష్ణ మండల పరిధిలోని గుడేబల్లూరు, ముడుమాల్, హిందూపూర్, కున్సి, అల్లంపల్లిలోనీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించి మాట్లాడుతూ ఎలక్షన్ బూత్‌లను గుర్తించి అవసరాలను ఏర్పాటు చేసే విధంగా వృద్ధులు, వికలాంగులకు టెంట్లు, ర్యాంపులను ఏర్పాటు చేసి ఓటరులకు కూర్చునే విధంగా కుర్చీలు ఇతర సామాగ్రి సమకూర్చాలని అన్నారు. ఎన్నికల నిబంధనలు పాటించి రాజకీయాలకు తావు లేకుండా సంబంధిత అధికారులు అందుబాటులో ఉండి ఏర్పాట్లు చేయాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపీడీవో యశోదమ్మ, ఎస్సై విజయభాస్కర్, మధుసూదన్ రెడ్డి, గ్రామ సెక్రెటరీ, అధికారులు ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపుకు ప్రతి ఒకరు కృషి చేయాలి

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ



నవతెలంగాణ-గట్టు

మండల పరిధిలోని మల్లంపల్లి, కొత్తపల్లి గ్రామాలలో కాంగ్రెస్ అధ్వర్యంలో తిరగబడదాం తరిమికొడదాం కార్యక్రమంలో భాగంగా అభయ హస్తం 6 గ్యారంటీ పథకాల ప్రచారం గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి, జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ అధ్వర్యంలో నిర్వహించారు... బీజేపీ, బీఆర్ఎస్‌లు ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని, గ్రామాలలోని ఇంటింటికి తిరిగి తెలియజేసి ప్రజా సమస్యలను సరితమ అడిగి తెలుసుకున్నారు. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకుని రావాల్సిన అవసరం కాంగ్రెస్ ప్రతి కార్యకర్తలపై ఉందన్నారు. కాంగ్రెస్ హయంలో రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ, పింఛను, రిజర్వాయర్ నిర్మాణాలు, ఇందిరమ్మ ఇల్లు వంటి సంక్షేమ పతకాలు ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిందన్నారు. ఇప్పటికే 6 గ్యారంటీ పథకాలు ఇతర పథకాలను కాంగ్రెస్ ప్రకటించిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2 లక్షల రుణ మాఫీ ఇందిరమ్మ ఇల్లు, ఆరోగ్య శ్రీ, విద్యా వికాసం, రైతు భరోసా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని సరితమ్మ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా మీ ముందు కు వచ్చిన కాంగ్రెస్ హస్తం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గట్టు ధనలక్ష్మి కృష్ణమూర్తి, సత్యనారాయణ, మాచర్ల వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్, అమరావాయి కృష్ణారెడ్డి, లత్తిపురం వెంకట్రామి రెడ్డి, మా భాషా, గౌస్, లక్ష్మణ్, రామజనేయు లు, సల్వా రెడ్డి, ఉస్సేన్, రాముడు, తిమ్మప్ప, ఎల్లప్ప, సురేష్, నరేష్, శివప్ప, తిమ్మప్ప, రామన్న, నల్లన్న, ఇందువాసి రమేష్, వసంత్, నాయిబాయి రమేష్, బల్గేర బజారన్న, బోయలగుడ్డెం శేఖర్ గౌడ్, ప్రకాష్ గౌడ్, రాజు, ఓంకార్, వీరన్న గౌడ్, తుమ్మలచెరువు శంతన్న, అంబేద్కర్, నరసింహులు, ఆలూర్ రవి, ఆంజనేయులు, గంజి రాములు, కొండపల్లి ఈశ్వర్, జనార్ధన్, డిఆర్.ముని ఉన్నారు.



పోలీస్ కార్యాలయాల పరిశీలన

నారాయణపేట టౌన్ : ఎస్పీ యోగేష్ గౌతమ్ శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని వివిధ శాఖల కార్యాలయాలు డీపీఓ కార్యాలయం, ఏఆర్ హెడ్ క్వార్టర్స్, ఆర్ఐ స్టోర్, ఎస్బి, డిసిఆర్బి ఆఫీసులు, పోలీసు కంట్రోల్ రూమ్, ఐటీ కోర్ ఆఫీస్, పోలీస్ సిబంది విశ్రాంతి గదులు, పరేడ్ మైదానం మొదలగు వాటిని పరిశీలించారు. అనంతరం జిల్లా వివరాలను అధికారుల గురించి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీ కే.సత్యనారాయణ, ఎస్బి సిఐ శ్రీకాంత్ రెడ్డి, ఆర్ఐ శేఖర్ బాబు, ఎస్సైలు శ్రీనయ్య, సునీత, పోలీస్ సిబంది ఉన్నారు.

మహిళా సాధికారతపై శిక్షణ



అలంపూర్ : మహిళా సాధికారతపై హైదరాబాద్ వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ వారి ఆధ్వర్యంలో శనివారం అలంపూర్ పట్టణంలోని వాసవి సత్రంలో అలంపూర్, ఇటిక్యాల, ఉండవల్లి, వడ్డేపల్లి, రాజోలి మనుపాడు, ఐజ మండలాల అంగన్వాడీలు, ఆశ వర్కర్లు, మహిళలకు సాంఘిక బాధ్యత పథకం కింద తెలంగాణ వర్తక సమాఖ్య వారిచే మహిళా సాధికారిక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ వాణిజ్య సమాఖ్య అధ్యక్షులు మీలా జయదేవ్, వీఎస్టీ అలంపూర్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ జయచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

106 రోజుకు చేరిన నిరవధిక రిలే ధర్నా



మరికల్ : మండల పరిధిలోని చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ రద్దు చేయాలని శనివారం నిరవధిక రిలే ధర్నాలు 106వ రోజు ధర్నాలను కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు మహాదేవ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామసభలలో చిత్తనూరు ఇథనాల్ కంపెనీకి రద్దు చేయాలని గ్రామ సభల తీర్మానం చేయాలన్నారు. కంపెనీ నుండి వెలువడిన దుర్వాసన ధర్నాలో కూర్చున్న వారికి సోకడంతో ముక్కుకు గుడ్డలు ధరించి కూర్చున్నారు. కార్యక్రమంలో టీఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఖలీల్, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ వెంకట్రాములు, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆల్ ఇండియా కన్వీనర్ బండారు లక్ష్మయ్య, రాంపూర్ గ్రామ ఉపసర్పంచ్ బి.నాగరాజు, జే.చక్రవర్తి, యాదగిరి, రామచంద్రయ్య, చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అఖిలపక్షాల ఆధ్వర్యంలో నిరసన

- నిరుద్యోగులకు న్యాయం చేయాలి : అఖిలపక్ష నాయకులు

నవ తెలంగాణ- జోగులాంబ గద్వాల

రాష్ట్రవ్యాప్తంగా టీఎస్‌పీఎస్సీ సభ్యులను తొలగించి చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారం కొత్త సభ్యులు నియమించాలని నిరసన కార్యక్రమంలో భాగంగా శనివారం గద్వాల జిల్లా కేంద్రంలోని వైయస్సార్ చౌక్ పాత బస్టాండ్ నందు తెలంగాణ జన సమితి, సీపీఐ(ఎం), సీపీఐ, వైఎస్ఆర్టీపీ, రైతంగ సమితి, విద్యార్థి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమ ఉద్దేశించి అఖిలపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ పబ్లిక్ సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేయాలని గతంలో గ్రూప్-1 గ్రూప్-2 పరీక్షల నిర్వహణలో లోపాలు జరిగాయని వాటి ద్వారా నిరుద్యోగులు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు లక్ష రూపాయలు వేచించి కోచింగ్ తీసుకొని పరీక్షలు రాయడానికి సిద్ధంగా ఉన్న కమిషన్ తప్పిదాల వల్ల పరీక్షలు రద్దు కావడంతో పెద్ద ఎత్తున నష్టపోయారని, దీనికి పరీక్షల రద్దుకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ బాధ్యత వహించి పరీక్షలు రాసిన అభ్యర్థులకు 3లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని పరీక్షలు రద్దు కావడంతో మానసిక శోభకు గురై ఆత్మహత్యకు పాల్పడిన కుటుంబాల నాదుకోవాలని ముఖ్యమంత్రి అసెంబ్లీలో



ప్రకటించిన విధంగా డీఎస్సీ పోస్టులను 13,500 పెంచాలన్నారు. కార్యక్రమంలో ఆలూరు ప్రకాష్ గౌడ్, టీజేఎస్ జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయు లు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి, సిపిఎం జిల్లా కార్యదర్శి జక్కుల వెంకటయ్య, రైతంగ సమితి రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శి గోపాల్ యాదవ్, వివి నరసింహ, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి.కాజా, రైతంగ సమితి జిల్లా అధ్యక్షులు అతికు రహమాన్, వైఎస్ఆర్టిపి జిల్లా అధ్యక్షులు, విద్యార్థి యువజన నాయకులు మధు, మహబూబ్ బాషా, గోపాలు, వీరభద్రప్ప, మధు, రాజు, పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్రస్థాయి విద్య వైజ్ఞానిక రాజకీయా శిక్షణా తరగతులు ఈనెల 16నుండి 20తేది వరకు హన్మకొండ లో జరుగుతున్నాయని ఈ యొక్క క్లాసులకు విద్యార్థులు తరలి వచ్చి విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించిన అనంతరం ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు సమాజంలో జరుగుతున్న అన్యాయాలపట్ల అవినీతి దోపిడీ పిడన పట్ల స్పందించాలని అలాగే విద్య వ్యవస్థ నేడు కార్పొరేట్ కరణ అయి పేదవాళ్ళు చదువు కోకుండా కేవలం డబ్బున్న వాళ్లే చదువుని కొని లబ్ది పొందే విధంగా పేద విద్యార్థులకు శాపంగా మారిందని దీనికి ప్రధాన కారణం మన పాలకులేనని డబ్బు జబ్బులో పడి ప్రయివేట్ కు కొమ్ము కాస్తున్నారని మండిపడ్డారు. సంక్షేమ హాస్టళ్ళలో పేద విద్యార్థులకు సక్రమైన భోజనం వసతులు కల్పించకుండా మెనూను కూడా ఇంప్లిమెంట్ చేయకుండా అనాధల్లగా పరివేక్షణ లేకుండ గాలికొదిలేసారని విమర్శించారు. పాలకులు గొప్పలు చెప్పుకొని ఓట్లు దండుకోవడం తప్ప మరోటి లేదన్నారు. గద్వాల జిల్లా లో ఇంకా విద్యార్థులు హాస్టల్ సీట్లు లేక ఉన్న సరైన వసతులు గదులు భోజనం లేక అనేక అవస్థలుపడుతున్నారని ఆవేదన చెందారు. ఇప్పటికైనా ఇలాంటి విషయాల పట్ల అధికారులు స్పందించి న్యాయం చేయాలి. విద్యార్థులు కూడా చైతన్య వంతంగా విద్యార్థుల హక్కుల కోసం పోరాడాలని అందులో భాగంగానే ఈనెల 16నుంచి 20తేది వరకు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వైజ్ఞానిక శిక్షణా తరగతులు నిర్వహించడం జరుగుతుందని కావున విద్యార్థులు ఎక్కువ మంది తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు హనుమేష్, నాయకులు స్వామి, ఇంచార్జి కాశీం తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా కృష్ణవేణి, గీత

నవతెలంగాణ -వనపర్తి :

భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ) జిల్లా అధ్యక్షులుగా కే.కృష్ణవేణి, ప్రధాన కార్యదర్శిగా కె.గీతమ్మ, గౌరవ అధ్యక్షురాలుగా పి.కళావతమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో శుక్రవారం జిల్లా రెండవ మహాసభలు నూతన కమిటీని ఎనుకున్నారు. కమిటీ ఉపాధ్యక్షులుగా వరలక్ష్మి, సుశీలమ్మ, సహాయ కార్యదర్శులుగా జయశ్రీ, శివలీల, కోశాధికారిగా పి. కళావతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని, ఎన్నికల పర్యవేక్షకులుగా వ్యవహరించిన భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సృజన వెల్లడించారు.

